ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్



ప్రజావాణిలో ఫిర్యాదులను పరిశీలిస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ అధికారులకు సూచించారు. కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి ఇంజనీరింగ్-9, టౌన్‌ప్లానింగ్-4, ఎలక్ట్రికల్, యూబీడీ ఒక్కొక్కటి చొప్పున మొత్తం 15 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఎలా అని అధికారులను ఆయన ప్రశ్నించారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ శిరీష

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్ ఆంజనేయనగర్‌లో సీసీ రోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్ పగుడాల శిరీష ప్రారంభించారు. పనుల్లో నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తిచేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, ప్రభాకర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

● బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి



చెట్లకు ఉన్న పోస్టర్లను తొలగిస్తున్న బీజేపీ నాయకులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని బీజేపీ హైదర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి అన్నారు. సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా సోమవారం వివేకానందనగర్ కాలనీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్లకు ఉన్న పోస్టర్లు, మేకులు, వైర్లను తొలగించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వంశీరెడ్డి ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోపాల్‌రావు, రిషన్, రాజు, వేణు, మనోజ్, వేణుగోపాల్, శ్రీనివాస్, జయశ్రీ, మమత తదితరులు పాల్గొన్నారు.

అనిల్‌రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



అనిల్‌రెడ్డితో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

హైదర్‌నగర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఆల్విన్‌కాలనీ డివిజన్ సీనియర్ నాయకుడు అనిల్‌రెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, నియోజవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌లు సోమవారం అనిల్‌రెడ్డిని పరామర్శించారు. అధైర్యపడొద్దు.. ధైర్యంగా ఉండాలని వారు సూచించారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ వ్యవహారంలో కోపం

బ్లేడ్‌తో యువతిని పొడిచిన యువకుడు



నిందితుడు మొహ్సిన్

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రేమ వ్యవహారంలో కోపోద్రిక్తుడై యువతి కడుపులో బ్లేడుతో పొడిచి గాయపర్చిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మూసాపేట్‌లో నివాసం ఉంటున్న ఎండీ మొహ్సిన్, ఆఫ్రీన్ ఇద్దరూ స్కూల్‌లో క్లాస్‌మెట్స్ ఇద్దరూ అప్పటి నుంచే సరదాగా గడిపారు. కానీ కొంత కాలంగా ప్రతి విషయానికి అనుమానం వ్యక్తం చేస్తుండటంతో సదరు యువకుడ్ని ఆఫ్రీన్ దూరం పెట్టింది. ఇది ఇలా ఉండగా ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో ఫోన్ చేసి మూసాపేట్ మెట్రో స్టేషన్ వద్దకు వస్తే మాట్లాడుకుందామని బతిమిలాడాడు. 9 గంటలకు ఆమె అక్కడకు వచ్చింది. ఇద్దరూ కలిసి గతంలో జరిగిన వాటి గురించి మాట్లాడుకునే సమయంలోనే కోపంతో ఊగిపోతూ 'నన్ను దూరం పెడతావా' అంటూ తన వద్ద ఉన్న బ్లేడ్‌తో ఆమె కడుపులో పొడిచాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో సదరు యువకుడు ఆమెను చికిత్స నిమిత్తం స్థానిక ఓమ్ని హాస్పిటల్‌లో చేర్పించి వెళ్లిపోయాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. మొహ్సిన్ ఎలక్ట్రిషన్ వద్ద హెల్పర్‌గా పనిచేస్తుండగా, బాధితురాలు రాందేవ్‌రావు హాస్పిటల్‌లో హౌస్ కీపింగ్ పనిచేస్తుంది. సోమవారం అతడ్ని పోలీసులు అదుపులోకి తీసుకొని కోర్టు ముందు హాజరు పర్చారు.

మూసాపేట్‌లో వివాహిత ఆత్మహత్య

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): భార్యభర్తల మధ్య గొడవతో ఓ వివాహిత ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మూసాపేట్ యాదవ బస్తీలో చంద్రశేఖర్, సరిత (36) భార్యభర్తలు నివాసం ఉంటున్నారు. వారు పాల వ్యాపారం చేస్తుంటారు. రెండు రోజులుగా వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. రాత్రి 12.30 గంటలకు గేదెల వద్దకు వెళ్లిన చంద్రశేఖర్ తిరిగి తెల్లవారు జామున 3.30గంటలకు ఇంటికి చేరుకుని చూసేసరికి భార్య ఉరేసుకొని కనిపించింది. వెంటనే అంబులెన్స్‌లో చికిత్స కోసం అమీర్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు తేల్చారు. మృతురాలి తండ్రి గుర్రంపల్లి శివయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానస్పద కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



కేపీహెచ్‌బీకాలనీ: బాలత్రిపుర సుందరీదేవి అలంకరణలో అమ్మవారు



మూసాపేట: రేణుక ఎల్లమ్మ ఆలయంలో..



ఫతేనగర్ ఆలయంలో అమ్మవారు



మూసాపేటలో సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



మైసమ్మ ఆలయంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌గౌడ్

సామూహిక కుంకుమార్చనలు

- భక్తి శ్రద్ధలతో దేవీ నవరాత్రి పూజలు
- బాలాత్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): దేవి శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారు సోమవారం బాల త్రిపురదేవి అవతారంలో దర్శనమిచ్చారు. మూసాపేటలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద రేణుక ఎల్లమ్మ దేవి శరన్నవరాత్రులు ఈనెల 22నుంచి అక్టోబర్ 2వరకు నిర్వహించనున్నారు. సోమవారం అమ్మవారి సన్నిధిలో సామూహిక కుంకుమార్చనలు, అఖండ దీపారాధన, కలశస్థాపన, కంకణధారణ దీక్ష కార్యక్రమాలు నిర్వహించినట్లు రేణుక ఎల్లమ్మ దేవాలయ చైర్మన్ సప్పిడి శ్రీనివాస్ తెలిపారు. నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. సామూహిక కుంకుమార్చనలో మహిళ భక్తులు పాల్గొన్నారు.

ఆరో ఫేజ్‌లో..

కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని విజయదుర్గా రామలింగేశ్వర 22వ దేవీ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. తొలిరోజు అమ్మవారు బాలత్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

సుమిత్రనగర్‌లో....

హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్‌లోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానం సుమిత్రనగర్‌లో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ మేరకు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి నాగదేవత దేవాలయం నుంచి పట్టు వస్త్రాలు తీసుకొని అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు. హైదర్‌నగర్ మైసమ్మ దేవాలయంలో మొదటి రోజు అమ్మవారు శ్రీబాలాత్రిపుర సుందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాలానగర్: సాయినగర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

జవహర్‌నగర్‌లో..

ఫతేనగర్, (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ పైప్‌లైన్ రోడ్డు జవహర్‌నగర్‌లోని కాళికాదేవి, శీతలాదేవి, కనకదుర్గా ఆలయంలో దేవీశరన్నవరాత్రి పూజలు ఘనంగా మొదలయ్యాయి. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి బాలత్రిపురసుందరి అలంకరణలోరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ధోర్బల కాశీనాథశర్మ ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. అనంతరం మహిళలు పసుపు బొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు.



సుమిత్రనగర్ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో పూజల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



ఫతేనగర్‌లో పూజల్లో పాల్గొన్న మహిళలు

నాలా రిటైనింగ్ గోడ నిర్మించకుంటే ధర్నా చేస్తా

అల్లాపూర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): నాలా రిటైనింగ్ గోడ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, లేదంటే వచ్చే నెల 10న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను హెచ్చరించారు. నాలా నిర్మాణ పనుల అంశంపై సఫ్దర్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్‌లలో సోమవారం ఎమ్మెల్యే పర్యటించారు. అనంతరం జడ్సీ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌తో భేటీ అయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసినా ఎందుకు పనులు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. అల్లాపూర్, బాలాజీనగర్, ఫతేనగర్ డివిజన్లలో నాలా రిటైనింగ్ వాల్ పనులను వెంటనే చేపట్టాలని కోరారు.

గోడ కూలిన బాధితులకు పరామర్శ..

అల్లాపూర్ డివిజన్‌లో నాలా పరివాహక ప్రాంతంలో ఇంటి గోడ కూలిన బాధితులను ఎమ్మెల్యే కృష్ణారావు సోమవారం పరామర్శించారు. ప్రభుత్వంతో మాట్లాడి నష్ట పరిహారం అందేలా చూస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. నాలాలను కబ్జా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఆయన వెంట కార్పొరేటర్ సబీహా బేగం, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు గౌసుద్దీన్ తదితరులు ఉన్నారు.



జడ్సీ కార్యాలయంలో అధికారులతో నాలా ప్రణాళికపై చర్చిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

బతుకమ్మ చీరలేవి..?

ఫతేనగర్: బతుకమ్మ పండుగకు మహిళలకిస్తామన్న చీరలేవని ఎమ్మెల్యే కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫతేనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగేవని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 25, వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 45, బజ్జిమిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజీ 18, బీన్స్ 48, క్యారెట్ 55, గోబిపువ్వు 25, దొండకాయ 35, చిక్కుడు కాయ 50, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 33, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీర 35, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపోరక 45, ఉల్లిగడ్డ 22, మామిడికాయ 15-20, అరటికాయ 9-10, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 40, ఆకాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

హాస్టల్స్ సమస్యలపై 'వన్ కాలనీ- వన్ స్టాండ్' తీర్మానం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో హాస్టల్స్ నుంచి నివాసితులు, ఇతరత్రా వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వన్ కాలనీ- వన్ స్టాండ్ నినాదంతో అన్ని ఫేజ్‌లకు చెందిన నాయకులు, యువకులు ఆదివారం సాయంత్రం సమావేశమయ్యారు. కేపీహెచ్‌బీ వెల్ఫేర్ అసోసియేషన్ జాన్ మోజెస్, సయ్యద్ రావెల్లా అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రతి గల్లీలో కనీసం నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు, ఈడబ్ల్యూఎస్ గృహాలు హాస్టల్స్‌కు ఇవ్వకుండా అడ్డుకోవడం, ర్యాలీలు, పుట్టినరోజు, సినీ హీరోల వేడుకలు వంటివి నిషేధించాలని తీర్మానించారు. హాస్టల్, ఇళ్లు, దుకాణాల వద్ద అబ్బాయి, అమ్మాయిలు తిష్ట వేయకూడదన్నారు. కార్యక్రమంలో వెంకట్‌గౌడ్, దీపక్, దినేష్‌నాయుడు, సాయినాథ్‌రెడ్డి, తులసి రెడ్డి, తేజా, మహేష్, వాసువర్మ, అమరనాథ్ నాయుడు, బాలు చౌదరి, ప్రమోద్, మహేష్ ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మియాపూర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, మైనారిటీల సంక్షేమం కోసం ఇందిరమ్మ మైనార్టీ యోజన, రేవంత్ అన్నకా సహారా మిస్కినోకేలియే పథకాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు. ఇందిరమ్మ మైనార్టీ యోజన పథకం కింద వితంతువులు, విడాకులు తీసుకున్నవారు, అనాథలు, అవివాహిత మహిళలకు రూ.50వేల ఆర్థిక సాయం ఇస్తారని చెప్పారు. రేవంత్ అన్నకా సహారా మిస్కినోకేలియే పథకంలో భాగంగా ఫకీర్, దూదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలను అందిస్తారని తెలిపారు. వచ్చే నెల 6వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

ఫుట్‌పాత్‌పై ఆక్రమణల తొలగింపు

మియాపూర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న దుకాణాలను తొలగించామని మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ తెలిపారు. సోమవారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మియాపూర్‌లోని విశ్వనాథగార్డెన్ నుంచి జేపీనగర్ రోడ్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఫుట్‌పాత్ ఆక్రమణలతో పాదచారులు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. రోడ్డుపై వాహనాలు నిలపడం వల్ల ట్రాఫిక్ జామ్ అవుతోందన్నారు. ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేసుందుకు ఆక్రమణలను తొలగించామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు కొనసాగుతాయని, దీనికి పౌరులు సహకరించాలని కోరారు.



మియాపూర్‌లో ఫుట్‌పాత్‌పై ఆక్రమణలను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

● **ఆలయ ద్వారానికి పూజ**



ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్ బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి దేవాలయంలో సోమవారం ఆలయ ద్వారం పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షుడు నల్ల సంజీవరెడ్డి, శశిధర్, రవి, జిల్లా గణేష్, ప్రభాకర్, సమ్మారెడ్డి, సంగమేష్ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.
- హైదర్‌నగర్, ఆంధ్రజ్యోతి

అంబరాన్నంటిన అటుకుల సంబురం



బతుకమ్మను ఎత్తుకున్న చిన్నారి

బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. సోమవారం అటుకుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో యూసీడీ విభాగం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు ఆడిపాడారు. బాలాజీనగర్ కార్పొరేటర్ స్థానిక మహిళలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లో ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో సాయంత్రం వేళ బతుకమ్మను వీధుల్లో పెట్టి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ మహిళలు ఆడిపాడారు. అనంతరం కొలనులో నిమజ్జనం చేశారు.
కేపీహెచ్‌బీకాలనీ/ కూకట్‌పల్లి, (ఆంధ్రజ్యోతి)



కూకట్‌పల్లిలో బతుకమ్మను తీసుకు వెళ్తున్న కార్పొరేటర్ రోజాదేవి



బతుకమ్మతో యువతులు





కూకట్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు



గొడుగులు పట్టుకుని బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు



బతుకమ్మ సంబరాల్లో బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీష



కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లో బతుకమ్మ వేడుకలు...

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086



నాలా సమస్యపై డీసీ శశిరేఖకు ఫిర్యాదు చేస్తున్న రాజేందర్‌రెడ్డి కాలనీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి

సమస్యల పరిష్కార వేదిక 'ప్రజావాణి'

● డీసీ శశిరేఖ

చందానగర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ అన్నారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శశిరేఖ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి 14 ఫిర్యాదులు అందాయని చెప్పారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. రాజేందర్‌రెడ్డి నాలా కుదించుకుపోయి, ఆక్రమణకు గురవుతుందని, నాలా కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని కాలనీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి డీసీకి వినతిపత్రాన్ని అందజేశారు.


చెట్లకు ఉన్న పోస్టర్లను తొలగిస్తున్న బీజేపీ నాయకులు

పరిసరాల శుభ్రత పాటించాలి

● బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి

హైదర్‌నగర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని బీజేపీ హైదర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి అన్నారు. సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా సోమవారం వివేకానందనగర్ కాలనీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్లకు ఉన్న పోస్టర్లు, మేకులు, వైర్లను తొలగించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వంశీరెడ్డి ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోపాల్‌రావు, రిషన్, రాజు, వేణు, మనోజ్, వేణుగోపాల్, శ్రీనివాస్, జయశ్రీ, మమత తదితరులు పాల్గొన్నారు.

అనిల్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ


అనిల్‌రెడ్డితో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి తదితరులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఆల్విన్‌కాలనీ డివిజన్ సీనియర్ నాయకుడు అనిల్ రెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నియోజవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌లు సోమవారం అనిల్‌రెడ్డిని పరామర్శించారు. అధైర్యపడొద్దు.. ధైర్యంగా ఉండాలని వారు సూచించారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● బతుకమ్మ సందడి


తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని శిల్పారామంలో సోమవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో ఓ యువతి ఇలా బతుకమ్మతో కనువిందు చేసింది.

- మాదాపూర్, ఆంధ్రజ్యోతి

జీఎస్‌టీ తగ్గింపు పేదలకు వరం

షాపూర్‌నగర్, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): జీఎస్‌టీ తగ్గింపు పేదలకు వరమని బీజేపీ సూరారం డివిజన్ అధ్యక్షుడు కేశవ్‌యాదవ్ అన్నారు. సోమవారం షాపూర్‌నగర్ మార్కెట్‌లో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు, ఎలక్ట్రానిక్స్ మీద జీఎస్‌టీ తగ్గింపుపై పేద, మధ్యతరగతి ప్రజలకు వరంగా మారిందని కేశవ్‌యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, ఓబీసీ జనరల్ సెక్రెటరీ నందనం దివాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు బక్కా శంకర్‌రెడ్డి, బావిగడ్డ రవి, గిరివర్ధన్‌రెడ్డి, శేఖర్, వాసు, రాజచారి, మణికంఠ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నళినికి బెనిఫిట్స్‌ను విడుదల చేయాలి


మాజీ గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తున్న భాగ్యలక్ష్మి

బర్కత్‌పుర, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన పదవికి రాజీనామా చేసిన మాజీ డీఎస్పీ నళినికి రావాల్సిన బెనిఫిట్స్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎం.భాగ్యలక్ష్మి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావుతో కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం నళిని మృత్యువుతో పోరాడుతుందని ఆమె చివరి ఆకాంక్షను తీర్చాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించి నళినికి రావాల్సిన బెనిఫిట్స్‌ను విడుదల చేయాలని, భువనగిరిలోని ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించాలని కోరారు. అన్ని సంఘాలు నళినికి అండగా నిలవాలని కోరారు.


స్వర్ణకవచాలంకృత అవతారంలో అమ్మవారు


రామాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారు


యోగేశ్వరీ దేవి ఆలయంలో..


దుర్గాదేవి ఆలయంలో అమ్మవారి విగ్రహం


హెచ్ఎంజీకాలనీలో భార్గవాచార్యులు ఏర్పాటు చేసిన అమ్మవారు


తుల్జాభవాని ఆలయంలో బాలా త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు

రుద్రరూపిణి.. దుర్గాభవానీ

ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

బెల్‌కాలనీ, చందానగర్, హైదర్‌నగర్, గచ్చిబౌలి, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయాలు, కాలనీల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో భక్తులు దుర్గామాత విగ్రహాలు ప్రతిష్ఠించారు. విద్యుత్ వెలుగులతో మండపాలను శోభాయమానంగా అలంకరించారు. తొలి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- బెల్‌టౌన్‌షిప్‌లోని కనకదుర్గాదేవిలో ఆలయంలో దేవీనవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఆలయ పోషకులు అల్లం పాండురంగారావు, రాజు పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. అదే విధంగా వెంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థానంలో, జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారికి ఆలయ కమిటీ సభ్యులు విశేష పూజలు నిర్వహించారు. యోగేశ్వరీ అమ్మవారిని త్రిపురసుందరి దేవి అవతారంలో అలంకరించారు. బెల్ ఎంఐజీ కాలనీలోని రామాలయం, ఎల్లమ్మతల్లి ఆలయం, లలితాపోచమ్మ, భ్రమరాంబిక దేవి ఆలయాల్లో దేవి నవరాత్రి మహోత్సవాలను వైభవంగా ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.


మైసమ్మ దేవాలయంలో పూజలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌గౌడ్


అన్నపూర్ణా ఎన్‌క్లేవ్ సాయిబాబా దేవాలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారికి పూజలు

చందానగర్‌లో...

చందానగర్‌లోని వేంకటేశ్వర స్వామి, మహాశక్తి లలితాపోచమ్మ, అన్నపూర్ణా ఎన్‌క్లేవ్‌లోని సాయిబాబా ఆలయాలతో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సాయిబాబా ఆలయ పోషకులు జైపాల్‌రెడ్డి దంపతులు పూజల్లో పాల్గొని అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.

హైదర్‌నగర్‌లో..

హైదర్‌నగర్‌లోని మైసమ్మ ఆలయం, వివేకానందనగర్ డివిజన్‌లోని కనకదుర్గ ఆలయం, సుమిత్రా నగర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ మాధవరం రోజాదేవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో..

నల్లగండ్లలోని తుల్జాభవాని ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ఈ సందర్భంగా అమ్మవారిని బాలా త్రిపురసుందరిగా అలంకరించారు.


సుమిత్రానగర్‌లోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో పూజలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి


ధ్వజారోహణ పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకురాలు


గచ్చిబౌలి జీపీఆర్ఏ క్వార్టర్స్‌లో అమ్మవారు

ఫుట్‌పాత్‌పై ఆక్రమణల తొలగింపు


ఫుట్‌పాత్‌పై ఆక్రమణలను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

మియాపూర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న దుకాణాలను తొలగించామని మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ తెలిపారు. సోమవారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మియాపూర్‌లోని విశ్వనాథగార్డెన్ నుంచి జేపీనగర్ రోడ్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఫుట్‌పాత్ ఆక్రమణలతో పాదచారులు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. రోడ్డుపై వాహనాలు నిలపడం వల్ల ట్రాఫిక్ జామ్ అవుతోందన్నారు. ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేసేందుకు ఆక్రమణలను తొలగించామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు కొనసాగుతాయని, దీనికి పౌరులు సహకరించాలని కోరారు.

ప్యాడెల్ విజేత విష్ణు జోడీ


ట్రోఫీలతో విష్ణు ద్వయం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): హైదరాబాద్ ప్యాడెల్ టోర్నమెంట్‌లో పుల్లెల విష్ణు-సోలి జోడీ విజేతగా నిలిచింది. మాదాపూర్‌లోని హైదరాబాద్ ప్యాడెల్ పార్క్‌లో జరిగిన ఫైనల్‌లో విష్ణు-సోలి జంట 6-1, 6-4తో తేజ-అనిరుధ్ ద్వయంపై గెలిచింది. పోరాడి ఓడిన తేజ-అనిరుధ్ జోడీ రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ: బాలాజీనగర్ డివిజన్ ఆంజనేయనగర్‌లో సీసీ రోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్ పగుడాల శిరీష ప్రారంభించారు. పనుల్లో నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తిచేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, మైనారిటీల సంక్షేమం కోసం ఇందిరమ్మ మైనార్టీ యోజన, రేవంత్ అన్నకా సహారా మిస్కినోకేలియే పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు. ఇందిరమ్మ మైనార్టీ యోజన పథకం కింద వితంతువులు, విడాకులు తీసుకున్నవారు, అనాథలు, అవివాహిత మహిళలకు రూ.50వేల ఆర్థికసాయం ఇస్తారన్నారు. రేవంత్ అన్నకా సహారా మిస్కినోకేలియే పథకంలో భాగంగా ఫకీర్, దూదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలను అందిస్తారని తెలిపారు. వచ్చే నెల 6వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.

● ఆలయ ద్వారానికి పూజ


ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్ బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి దేవాలయంలో సోమవారం ఆలయ ద్వారం పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షుడు నల్ల సంజీవరెడ్డి, శశిధర్, రవి, జిల్లా గణేష్, ప్రభాకర్, సమ్మారెడ్డి, సంగమేష్ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

- హైదర్‌నగర్, ఆంధ్రజ్యోతి

నాలా రిటైనింగ్ గోడ నిర్మించకుంటే ధర్నా చేస్తా

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


జడ్సీ కార్యాలయంలో అధికారులతో కలిసి నాలాల నిర్మాణ ప్రణాళికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

అల్లాపూర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): నాలా రిటైనింగ్ గోడ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, లేదంటే వచ్చే నెల 10న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను హెచ్చరించారు. నాలా నిర్మాణ పనుల అంశంపై సఫ్దర్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్‌లలో సోమవారం ఎమ్మెల్యే పర్యటించారు. అనంతరం జడ్సీ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌తో భేటీ అయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసినా ఎందుకు పనులు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. అల్లాపూర్, బాలాజీనగర్, ఫతేనగర్ డివిజన్లలో నాలా రిటైనింగ్ వాల్ పనులను వెంటనే చేపట్టాలని కోరారు.

గోడ కూలిన బాధితులకు పరామర్శ..

అల్లాపూర్ డివిజన్‌లో నాలా పరివాహక ప్రాంతంలో ఇంటి గోడ కూలిన బాధితులను ఎమ్మెల్యే కృష్ణారావు సోమవారం పరామర్శించారు. ప్రభుత్వంతో మాట్లాడి నష్ట పరిహారం అందేలా చూస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. నాలాలను కబ్జా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ సబీహా బేగం, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు గౌసుద్దీన్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


కేక్ కట్ చేసిన నిమ్స్ డైరెక్టర్ బీరప్ప

నిమ్స్ ఆస్పత్రిలో అత్యాధునిక సౌకర్యాలు

నిమ్స్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప అన్నారు. ప్రపంచ క్రానిక్ మైలాయిడ్ ల్యూకేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిమ్స్ లెర్నింగ్ సెంటర్‌లో సోమవారం రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ సదాశివుడు మాట్లాడుతూ ఈ వ్యాధి పట్ల సమాజంలోని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ రచన మాట్లాడుతూ వైద్యులు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా రోగులు వాడాలన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతవీర్, డా.మెహెర్ లక్ష్మి, డా.ఉప్పలపాటి శ్రీహరి, మాక్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలి

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



ముఖ్య నాయకులతో సమావేశమైన కిషన్‌రెడ్డి, దీపక్‌రెడ్డి

బంజారాహిల్స్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేస్తూ బీజేపీ బలోపేతానికి తోడ్పాటును అందించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సన్నాహక సమావేశం నాగార్జుననగర్‌కాలనీలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ చేస్తున్న అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులవుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. బీజేపీ అనూహ్యంగా తెలంగాణలో పుంజుకుందని ఇందుకు పార్లమెంట్ ఎన్నికలే నిదర్శనమని పేర్కొన్నారు. ఉప ఎన్నికలో పార్టీని విజయతీరాలకు చేర్చాలని సూచించారు. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్‌రెడ్డి, గౌతమ్‌రావు పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం పోరాడుదాం : ఆర్‌పీఐ

నల్లకుంట, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): రిజర్వేషన్ల కోసం అడుక్కోవడం కాదు రాజ్యాధికారం కోసం పోరాడుదాం అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం హైదర్‌గూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలు లేని రిజర్వేషన్స్ కోసం అగ్రకుల పార్టీల వద్ద అడుక్కోవడం మానేసి అందరం ఏకీకృతమై రాజ్యాధికారం కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఆధిపత్య వర్గాల పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు.

ఎల్‌ఓసీఎఫ్‌ను వెనక్కి తీసుకోవాలి

● ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లర్నింగ్ అవుట్ కమ్స్ బెస్డ్ కర్క్యులం ఫ్రేమ్ వర్క్(ఎల్‌ఓసీఎఫ్)ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఉస్మానియా యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీలోని న్యూ సెమినార్ హాల్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయనతో పాటు మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి మాట్లాడారు. ఎల్‌ఓసీఎఫ్ విధానం విద్యార్థుల ప్రయోజనాలకు వ్యతిరేకమని, దానికి వ్యతిరేకంగా ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, కార్యదర్శి అజయ్, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ జాగరణ మంచ్ తెలుగు రాష్ట్రాల సంఘటన కార్యదర్శిగా శ్రీనివాస్

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సంఘటన కార్యదర్శిగా రచ్చ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ కార్యసమితి సమావేశాల్లో స్వదేశీ జాగరణ మంచ్ జాతీయ కన్వీనర్ సీఏఆర్.సుందరం, అఖిల భారత సంఘటన మంత్రి కశ్మీర్ లాల్, సహ సంఘటన మంత్రి సతీష్ కుమార్ ఈ నియామకాన్ని సోమవారం అధికారికంగా ప్రకటించారు. రచ్చ శ్రీనివాస్ విద్యార్థి దశలోనే జాతీయవాద కార్యకలాపాలతో తన ప్రయాణాన్ని ప్రారంభించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో వివిధ బాధ్యతలు నిర్వర్తించి, అనేక విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. తనపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన స్వదేశీ జాగరణ మంచ్‌కు శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086


రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్‌కు తమగోడు వినిపిస్తున్న ఇండ్లు కోల్పోయిన బాధితులు

బీఆర్ఎస్ పాలనలో జనం రోడ్డు పైకి..

కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనలో అమాయకపు ప్రజలు రోడ్డున పడ్డారని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్‌లో గల బాలయ్యనగర్, గాలిపోచమ్మబస్తీ, అబిద్ బస్తీ, నర్సింహబస్తీ, శివపురం, మిథులానగర్‌లలో ఆదివారం హైడ్రా అధికారులు అక్రమకట్టడాలను కూల్చివేసిన అనంతరం నిరాశ్రయులైన బాధితులు సోమవారం షాపూర్‌నగర్‌లోని కూన నివాసానికి పెద్ద ఎత్తున తరలివచ్చి తమ గోడును వెళ్లబోసుకొన్నారు. తమకు న్యాయం చేయాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకులు అమాయకపు ప్రజలను ఆసరాగా చేసుకొని అనేక అక్రమాలకు పాలుపడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి అంటే ప్రజలందరిది అనే ఆలోచన మర్చిపోయి భూకబ్జాదారులతో చేతులు కలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అన్యాయం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి, ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి తెలియజేసి నిరాశ్రయులైన ప్రజలకు న్యాయం జరిగేలా కృషిచేస్తానని వారికి హామీఇచ్చారు. కార్యక్రమంలో బాధిత కుటుంబాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.


నరేంద్రమోదీ చిత్రపటం వద్ద మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

జీఎస్‌టీ తగ్గింపు పేదలకు వరం: బీజేపీ

షాపూర్‌నగర్, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కేశవ్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం షాపూర్‌నగర్ మార్కెట్‌లో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు, ఎలక్ట్రానిక్స్ మీద జీఎస్‌టీ తగ్గింపుపై పేద, మధ్యతరగతి ప్రజలకు వరంగా మారిందని బీజేపీ నాయకులు అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి, ఓబీసీ జనరల్ సెక్రెటరీ నందనం దివాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు బక్కా శంకర్‌రెడ్డి, బావిగడ్డ రవి, గిరివర్ధన్‌రెడ్డి, శేఖర్, వాసు, రాజచారి, మణికంఠ పాల్గొన్నారు.



దరఖాస్తులపై అధికారులతో చర్చిస్తున్న డీసీ మల్లారెడ్డి

'ప్రజావాణి'కి ఫిర్యాదుల వెల్లువ

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని ఏపీహెచ్‌బీకాలనీ, కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో పలు బస్తీల ప్రజలు 5ఫిర్యాదులను జీఎం మాధవి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్ల పరిధిలోని బస్తీలు, కాలనీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు సమస్యలను ఏకరువు పెట్టారు. మురుగు పొంగుతుందని ఒకరు, తాగునీరు రావడం లేదని కొందరు, బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని మరికొందరు అధికారులకు విన్నవించారు. ప్రజావాణిలో పలు సార్లు ఫిర్యాదులు ఇచ్చినా పరిష్కారం కావడం లేదని కొంత మంది అధికారుల తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో వినతిపత్రాలు సమర్పించడమే జరుగుతుంది కానీ అధికారులు వచ్చి వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు స్పందిస్తూ వినతి పత్రాలను పరిశీలించి సమస్యలను పరిష్కార దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎంలు, మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గాజులరామారంలో..

కుత్బుల్లాపూర్, (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం ప్రజావాణికి 6 దరఖాస్తులు వచ్చినట్లు ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి తెలిపారు. అన్ని సమస్యలు టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించినవే. పరిశీలించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నళినికి బెనిఫిట్స్‌ను విడుదల చేయాలి


మాజీ గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తున్న భాగ్యలక్ష్మి

బర్కత్‌పుర, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన పదవికి రాజీనామా చేసిన మాజీ డీఎస్పీ నళినికి రావాల్సిన బెనిఫిట్స్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎం.భాగ్యలక్ష్మి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావుతో కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం నళిని మృత్యువుతో పోరాడుతుందని ఆమె చివరి ఆకాంక్షను తీర్చాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించి నళినికి రావాల్సిన బెనిఫిట్స్‌ను విడుదల చేయాలని, భువనగిరిలోని ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించాలని కోరారు. అన్ని సంఘాలు నళినికి అండగా నిలవాలని కోరారు.


చెట్లకు ఉన్న పోస్టర్లను తొలగిస్తున్న బీజేపీ నాయకులు

పరిసరాల పరిశుభ్రత పాటించాలి: వంశీరెడ్డి

హైదర్‌నగర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ పరిసరాల పరి శుభ్రత పాటించాలని బీజేపీ హైదర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి అన్నారు. సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా సోమవారం వివేకానందనగర్ కాలనీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్లకు ఉన్న పోస్టర్లు, మేకులు, వైర్లను తొలగించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వంశీరెడ్డి ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోపాల్‌రావు, జయశ్రీ, మమత తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా కూల్చివేతలతో కబ్జాదారుల్లో దడ..!

- గత పదేళ్ల నుంచి ప్రభుత్వ భూముల్లోనే బస్తీలు
- ఇప్పటికే కోట్ల విలువచేసే భూమి హాంఫట్


ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తున్న హైడ్రా అధికారులు (ఫైల్)



ఎక్స్‌కవేటర్‌తో అక్రమ నిర్మాణాలు కూల్చి వేస్తున్న అధికారులు (ఫైల్)

గాజులరామారం, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను తీసుకు వచ్చి కబ్జా అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడుతోంది. కానీ కబ్జా అయిన భూముల్లో అక్రమ నిర్మాణాల వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గాజులరామారం డివిజన్‌లో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్లు 342, 307, 329/1, 308, 12, 354లల్లో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి ఇప్పటికే కబ్జాదారుల చేతుల్లో హారతి కర్పూరంలా కరిగి పోయింది. ఆ భూముల్లో వారుపాగా వేసి, తమ ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని, తమ అనుచరులతో చుట్టూ నిఘా ఏర్పాటు చేసి, పదేళ్లుగా ప్రభుత్వ భూములను చెర పట్టారు. అప్పటి నుంచి కబ్జాదారుల పేర్ల మీదనే బస్తీలు వెలిశాయి. రెవెన్యూ అధికారులు కూల్చివేయడం, కబ్జాదారులు నిర్మించడం ఒక పరిపాటిగా మారింది. కూల్చివేసిన తరువాత అధికారులను మచ్చిక చేసుకొని, కొంత ముట్టజెప్పి మళ్లీ నిర్మాణాలు చేపట్టడం నిత్యం జరుగుతున్న తంతు. అధికారులు మారుతుండడం, కొత్తగా వచ్చిన వారు వాటిని పట్టించుకోక పోవడం.. ఫిర్యాదులు అందినప్పుడే ఆ భూములను పరిశీలించి, అక్రమ నిర్మాణాలను కూల్చి వేయడం చేస్తున్నారు. కొన్ని సార్లు అధికారులపై దాడి చేసిన సందర్భాలు కుత్బుల్లాపూర్ తహశీల్దార్ కార్యాలయ పరిధిలో చాలానే ఉన్నాయి. పోలీసులు లేనిదే ఈ అక్రమ నిర్మాణాలు కూల్చివేయలేని పరిస్థితి వచ్చిందంటే కబ్జాదారులు ఎంతగా పాతుకుపోయారో అర్థం అవుతుంది.

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

ఆదివారం పలు శాఖల అధికారుల సమన్వయంతో హైడ్రా అధికారులు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రభుత్వ సర్వేనెంబరు 307, 308 భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపి సుమారు 300 నిర్మాణాలను కూల్చి వేశారు. దీంతో ప్రభుత్వ సర్వేనెంబర్లు 329, 342, 12ల్లో ఉన్న కబ్జాదారులకు వణుకు మొదలైంది. హైడ్రా అధికారులు ఈ సర్వేనెంబర్లకు వచ్చి ప్రభుత్వ భూములపై ఫెన్సింగ్ వేస్తే తమ పరిస్థితి ఏమిటని ఇప్పటికే కొంత మంది కబ్జాదారులు ఇల్లు విడిచి వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. కబ్జాదారుల నుంచి కొనుగోలు చేసిన వారు ఫోన్‌లు చేసి, అడుగుతుండడంతో ఫోన్‌లు స్విచ్ ఆఫ్ చేసుకుంటున్నారని పలువురు బాధితులు చెబుతున్నారు. ఇప్పటికే కట్టమైసమ్మ బస్తీ, రావినారాయణరెడ్డినగర్, రాజన్నబస్తీ, శ్యామ్ బస్తీ, గాలిపోచమ్మ బస్తీ, అబీద్ బస్తీ, సాయిబాబా బస్తీ, రాజారాజన్న బస్తీ, బాలయ్యబస్తీల్లో అక్రమ నిర్మాణాలు వెలిశాయి. హైడ్రా అధికారులు బాలయ్యబస్తీ, గాలిపోచమ్మ బస్తీల్లో కొరడా ఝులిపించి, భారీ బందోబస్తు నడుమ కూల్చి వేతలు చేపట్టారు. కానీ మిగతా బస్తీల్లో మా ఇల్లు ఉంటాయా? కూలుతాయా? అని గుబులు పడుతున్నారు. హైడ్రా కన్నెర్ర చేసి, ఈ బస్తీలపై పడితే వారి పరిస్థితి దిక్కుతోచని స్థితిలో పడి పోతుంది.

అటుకుల బతుకమ్మ సంబురం


చింతల్‌లో బతుకమ్మ వేడుకల్లో అధ్యాపకులు, విద్యార్థినులు


నిజాంపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సుచిత్రా చౌరస్తాలో జీహెచ్‌ఎంసీ బతుకమ్మ


కొంపల్లిలో మహిళల బతుకమ్మ

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపల్, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్ల పరిధిలో వాడవాడలా అటుకుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. రెండవరోజు ఆయా పరిధిలోని కాలనీలు, బస్తీల్లో స్థానిక మహిలు వైభవంగా నూతన వస్త్రాలు ధరించి ఉత్సాహంతో బతుకమ్మ ఆడారు. సుచిత్రా చౌరస్తాలో జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రత్యేంగ ఏర్పాటు చేసిన బతుకమ్మ పలువురిని ఆకట్టుకుంది.

రోడ్డు ప్రమాదాల నివారణకు కసరత్తు

అల్వాల్, మేడ్చల్ ట్రాఫిక్ పీఎస్ ప్రాంతాలను కలుపుతూ మార్పు చేర్పులు



అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదాల నివారణకు పలు ప్రాంతాలను మెరుగు పరిచేందుకు అల్వాల్, మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్పులు, చేర్పులకు కసరత్తు నడుస్తోంది. పేట్‌బషీరాబాద్, మేడ్చల్ పోలీస్ స్టేషన్‌ను రెండూ కలుపుతూ, మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లోకి కరీంనగర్ జాతీయ రహదారి, శామీర్ పేట్ వైజంక్షన్, శామీర్‌పేట్ బస్సుడిపో, తూముకుంట, బిట్స్ పిలానీ జంక్షన్, శామీర్‌పేట్, మసీద్‌పూర్, అలియా బాద్ చౌరస్తా, యాడారం ప్రాంతాలను అల్వాల్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు కలుపుతున్నారు. అదే విధంగా అల్వాల్, శామీర్ పేట్, జోన్ వ్యాలీ మూడు పోలీస్ స్టేషన్‌లు కలుపుతూ అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లోని జాతీయ రహదారిని, సుచిత్రా, కొంపల్లి, దూలపల్లి, గుండ్ల పోచంపల్లి, పేట్‌బషీరాబాద్, మేడ్చల్ చెక్పు పోస్ట్, మేడ్చల్ టౌన్, అత్వెల్లి, రేకులబాయి, డబుల్‌పూర్ తదితర ప్రాంతాలను కలుపుతూ, ఇలా చేస్తే బాగుంటుందని నిర్ణ యం తీసుకునేందుకు చర్యలు జరుపుతున్నట్టు తెలుస్తుంది. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లోని సిబ్బందిని, అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లోని సిబ్బందిని మార్చుతూ కార్యాలయాలను త్వరలోనే మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గుసగుసలు వినపడుతున్నాయి. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో వర్షం పడితే గంటల తరబడి ట్రాఫిక్ జాం చోటుచేసుకుంటోంది. అల్వాల్, మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలను వేరు చేసి, ఆయా ప్రాంతాలను మార్చితే సమస్యలు తీరి ప్రజలకు మేలు జరుగుతుందా? అని కొంత మంది చర్చించుకుంటున్నారు.

'కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలి'



ముఖ్య నాయకులతో సమావేశమైన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, దీపక్‌రెడ్డి

బంజారాహిల్స్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేస్తూ బీజేపీ బలోపేతానికి తోడ్పాటును అందించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సన్నాహక సమావేశం నాగార్జుననగర్‌కాలనీలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ చేస్తున్న అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులవుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. బీజేపీ అనూహ్యంగా తెలంగాణలో పుంజుకుందని ఇందుకు పార్లమెంట్ ఎన్నికలే నిదర్శనమని పేర్కొన్నారు. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్‌రెడ్డి, గౌతమ్‌రావు పాల్గొన్నారు.


కేక్ కట్ చేసిన నిమ్స్ డైరెక్టర్ బీరప్ప

నిమ్స్ ఆస్పత్రిలో అత్యాధునిక సౌకర్యాలు

నిమ్స్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప అన్నారు. ప్రపంచ క్రానిక్ మైలాయిడ్ ల్యూకేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిమ్స్ లెర్నింగ్ సెంటర్‌లో సోమవారం రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. మెడికల్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ సదాశివుడు మాట్లాడుతూ, ఈ వ్యాధి పట్ల సమాజంలోని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ రచన మాట్లాడుతూ వైద్యులు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా రోగులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతవీర్, డా.మెహెర్ లక్ష్మీ, డా.ఉప్పలపాటి శ్రీహరి, మాక్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం


శ్రీదుర్గా వినాయక వేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొంటున్న భక్తులు


పూజల్లో పాల్గొన్న కెఎం ప్రతాప్‌గౌడ్


పూజల్లో కొలన్ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని శ్రీదుర్గా వినాయక వేంకటేశ్వరస్వామి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. డివిజన్‌లోని కొన్ని ప్రాంతాల్లో మండపాలు నెలకొల్పి అమ్మవారిని ప్రతిష్ఠించారు. ఆలయంలోని దుర్గమ్మవారు సోమవారం భక్తులకు బాలా త్రిపుర సుందరిగా దర్శనం ఇచ్చింది. దీంతో భక్తులు ఆలయంలో లైన్‌లో నిలబడి అమ్మవారిని దర్శించుకొన్నారు. ఆలయంలో చండీ హోమం నిర్వహించారు. తొమ్మిదిరోజుల పాటు కుంకుమార్చన నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు.

అమ్మవారికి పూజలు

నిజాంపేట్, (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వెలసిన పురాతన శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో జరిగిన చండీహోమంలో కొలన్ శ్రీనివాస్‌రెడ్డి తేజ లీడర్ కొలన్ నర్సింహారెడిపద్మమ్మ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కొలన్ బద్రారెడ్డి, మాజీ కార్పొరేటర్ మేకల వెంకటేష్, లక్ష్మీ, బి. అశోక్, మానిక్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టండి

కలెక్టర్ కార్యాలయానికి బాధితుల ఫిర్యాదు


ప్రమాదకరంగా మారిన భవనం

షాపూర్‌నగర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం, అధికారుల అనుమతిలేకుండానే అక్రమంగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనం కూలేందుకు సిద్ధంగా ఉందని వెంటనే చర్యలు చేపట్టాలని పక్క ఇళ్లలోని వ్యక్తులు ఆందోళన చెందుతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం డివిజన్ షాపూర్‌నగర్ హెచ్‌ఎంటీ సొసైటీలో గల ప్లాట్ నంబర్ 68లో గల బహుళ అంతస్తుల భవనం శిథిలావస్థకు చేరుకుందని, దీంతో భయం భయంగా కాలం వెళ్లదీస్తున్నామని పక్కింటి యజమాని పప్పిరెడ్డి సురేందర్‌రెడ్డి సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పోస్టుద్వారా ఫిర్యాదు పంపారు. గతంలో నిర్మించిన పురాతన సింగిల్ ఫ్లోర్ బిల్డింగ్‌ను ఓవ్యక్తి కొనుగోలు చేసి దానిపై ఏకంగా ఐదు అంతస్తులు నిర్మించడం వలన ప్రస్తుతం ఆ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. గతంలో గ్రేటర్ హైదరాబాద్ పురపాలక కమిషనర్ కృష్ణబాబు బిల్డింగ్‌కు ఎటువంటి అనుమతులు లేవని ఆ బిల్డింగ్ సెల్లార్ పనులను నిలిపివేశారు. తరువాత ఆయన బదిలీ అయ్యాక అక్రమంగా దీనిపైనే బహుళ అంతస్తులు నిర్మించారని దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే దీనిపై మున్సిపల్ డిసికి, మున్సిపల్ జోనల్ ఆఫీస్‌లో, తహసీల్‌దార్‌కి, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, జిహెచ్‌ఎంసీ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు సురేందర్‌రెడ్డి తెలిపారు.

అనిల్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ


అనిల్‌రెడ్డితో రమేష్‌రెడ్డి

హైదర్‌నగర్, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఆల్విన్‌కాలనీ డివిజన్ సీనియర్ నాయకుడు అనిల్‌రెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నియోజవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌లు సోమవారం అనిల్‌రెడ్డిని పరామర్శించారు.





ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
పున్నారావు: 9985921366